# ప్రతిజ్ఞ

అవినీతి, కుట్ర రాజకీయాల వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని

మన కష్టంతో పూరించడానికి సంసిద్ధంగా వున్నాము.

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అలుపెరుగని శ్రమజీవులం మనము.

ప్రతి సంక్షోభాన్నీ ఒక అవకాశంగా మలచుకుందాము.

దేశభక్తితో, సామాజిక బాధ్యతతో, క్రమశిక్షణతో

మన రాష్ట్ర ప్రగతి కోసం, శ్రేయస్సు కోసం

మనందరం భుజం భుజం కలిపి పనిచేద్దాము.

2022 నాటికి మన రాష్ట్రాన్ని దేశంలో

మూడు అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా,

2029 నాటికి దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా,

2050 నాటికి ప్రపంచంలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన రాష్ట్రంగా

తీర్చిదిద్దడమే పవిత్ర లక్ష్యంగా నిర్దేశించుకున్నాము.

అవినీతి లేని, ఆర్థిక అసమానతలు లేని, అందరికీ ఉపాధి కల్పించే

ఆరోగ్యకరమైన, ఆనందమయమైన రాష్ట్రాన్ని నిర్మించుకుందాము.

ఈ లక్ష్య సాధనకు సమర్పణ భావంతో, నిష్ఠతో, త్రికరణ శుద్ధిగా కృషి చేద్దాము.

ఆంధ్రప్రదేశ్ నవ నిర్మాణ దీక్షా లక్ష్యాలను సాధిద్దాము.

జై జన్మభూమి, జై హింద్

www.ednforum.com

*Published by : Information & Public Relations Dept. Printed at : Caxton Offset Pvt. Ltd.*